GLOBAL TELUGU CHRISTIAN MINISTRIES

# NEWS LETTER

For Private Circulation only March - April 2015

ప్రపంచవ్యాప్తంగా విస్తరించియున్న డియర్ తెలుగు క్రైస్తవ మిత్రులారా,

యేసుక్రీస్తు నామంలో మీకు శుభాలు. మీరూ, మీ కుటుంబాలూ, మీ పరిచర్యలూ దైవకృపలో వృద్ధినొందుతున్నాయని భావిస్తూ ప్రభువును స్తుతిస్తున్నా. జీటీసీయెం ఫార్మర్ జనరల్ సెక్రటరీ రెవ.యం.యేసుపాదంగారి ఆరోగ్యం కొరకు మీరు చేసిన ప్రార్థనలను బట్టి వందనాలు. వారు ఆరోగ్యంగా ఉన్నారు. జీటీసీయెం పరిచర్యల కొరకూ, నాయక గణంకొరకూ మీరు చేస్తోన్న ప్రార్థనలను బట్టి మీకు వందనాలు.

2015 వ సంవత్సరం జీటీసీయెం పరిచర్యలో ఒక ప్రత్యేకమైన భారాన్నీ, బాధ్యతనీ ప్రభువు ఏర్పాటు చేశాడని నమ్ముతున్నాను. ఈ భారం, బాధ్యత ప్రపంచవ్యాప్తంగా విస్తరించియున్న తెలుగు క్రైస్తవులను జెరూసలేంలో సమావేశపరచి, భారత క్రైస్తవ సంఘం నిర్లక్ష్యం చేసిన "దేవుని మహా ఆజ్ఞను" గూర్చి ఒక అవగాహన కల్పించాలన్నదే. దీని కోసం ఎనిమిది నెలలుగా ప్రార్థిస్తున్నాం. ఎట్టకేలకు ఈ బృహత్తర కార్యక్రమం (చారిత్రాత్మక మైలురాయి) గూర్చి ఒక తీర్మానం తీసుకొన్నాం. ఇది ప్రపంచవ్యాప్త తెలుగు క్రైస్తవ్యానికి ఒక గొప్ప సువర్ణావకాశమని గుర్తిస్తూ మీరందరూ ఈ కార్యక్రమం ద్వారా దీవించబడాలని మనసారా కోరుకొంటూ, ప్రభువు మీ పరిస్థితులను అనుకూలింపజేసి మీరు ఈ ఆశీర్వాదానికి పాత్రులు కావాలనీ, అనేకులను ఈ ఆశీర్వాదానికి పాత్రులుగా సిద్ధంచేయాలనీ మీకు మనవి చేస్తున్నాను. అక్టోబర్ 2015లో ఏర్పాటు చేస్తున్న "డబ్ల్యుటిసీయెస్ – జెరూసలేం 2015"లో మనమందరం కలసి ఒక చారిత్రాత్మక ఘటనలో పాలుపొంపులు పొందాలనీ నా ఆశ. దీని గూర్చిన సమాచారం తరువాయి పేజీలో మీరు చూడగలరు. ప్రార్థించాలనీ, ప్రయత్నించాలనీ, పాల్గొనాలనీ ఆశిస్తూ... – ప్రియనాథ్ రూఫస్

## శక్తివంతమైన ఆదిసంఘము

యేసుక్రీస్తు ప్రభువు ఈ లోకంలో జీవించిన కాలంలో సంఘమును గూర్చిన సత్యమును బయలుపరచిరి. మత్త 16:18. క్రీస్తు ప్రభువు సంఘమునకు శిరస్సని ఎఫెసీ 2:23 లోను ముఖ్యమైన మూలరాయి అని 2:20లోను చూడగలము. 2 కొరింథీ 5:17లో కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి. పాతవి గతించెను. ఇదిగో క్రొత్తవాయెను. 1 కొరింథీ 6:19 లో మీ దేహము దేవుని వలన మీ కనుగ్రహింపబడి మీలో నున్న పరిశుద్ధాత్మకు ఆలయమై యున్నదని మీరెరుగరా? అని వ్రాయబడియున్నది. ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన సువార్తను తేటగా విని, మన హృదయంలో విశ్వసించి, సంపూర్ణముగా విధేయత చూపించుట ద్వారానే జీవము గల దేవునికి మనము ఆలయమై యుండగలము. సజీవుడైన దేవుడు, సజీవరాళ్లగా నుండి ఆత్మ సంబంధమైన మందిరముగా కట్టబడుచున్న మనలో నివసించ గలరు 1 పేతురు 2:5. మొదటి శతాబ్దపు క్రైస్తవులు ఎంతో మాదిరి కరముముగా జీవించిరి. గనుక వారి శక్తి గల పరిచర్యను గూర్చి ధ్యానించుట మనకు ఎంతో మంచిది. ఆధునిక సంఘమునకు ఉన్న అనేకమైన ఆధికృతలు అవకాశాలు మొదటి శతాబ్దపు సంఘమునకు లేవు. అయినను ఆనాటి సంఘము భయంకరమైన శ్రమలలో ఎదిరింపులలో పోరాడి జయించి శక్తి గలదిగా నిలిచింది. ఆది సంఘము ఏవి విషయాలలో శక్తి గలదిగా నున్నది అనగా..

**1. వృద్ధి చెందిన సంఘము (Growing Church):** పెంతెకోస్తు దినమున పరిశుద్ధాత్మ ద్వారా స్థాపించబడిన మొదటి సంఘము ఆనాటి శ్రమలు, సమస్యల మధ్యలో నిలిచియుండుట మాత్రమే గాక దినదినాభివృద్ధి చెందినది. వారు విశ్వాసంలోను, సంఖ్యలోను వృద్ధి చెందినారని అపో॥16:15లో చూడగలము. ఆయన యందు విశ్వాసముంచుటలో మనం వృద్ధి చెందినపుడు క్రీస్తు శరీరమై యున్న సంఘమునకు చెందిన వారమై సంఖ్యలోను విస్తరించగలము. అపొ.కా. 2:41 కాబట్టి వాక్యం అంగీకరించినవారు బాప్తీస్మం పొందిరి. ఆ దినమందు ఇంచుమించు మూడు వేలమంది చేర్చబడిరి. 2:47 రక్షణ పొందుచున్న వారిని అనుదినము వారితో చేర్చుచుండెను. 4:4 వాక్యం వినినవారిలో అనేకులు నమ్మిరి. వారిలో పురుషుల సంఖ్య ఇంచుమించు ఐదువేలు ఆయెను. 6:1,7 ఆ దినములలో శిష్యుల సంఖ్య బహుగా విస్తరించెను. 9:42 బహుజనులు ప్రభువు నందు విశ్వాసముంచిరి. 11.24 బహుజనులు ప్రభువు పక్షమున చేరిరి. 16:5 సంఘములు విశ్వాసమందు స్థిరపడి అనుదినము లెక్కకు విస్తరించుచుండెను. 17:4,12 భక్తి పరులగు గ్రీసు దేశస్తులలో, ఘనులైన స్త్రీలును, పురుషులను చాలామంది విశ్వసించిరి.

దేవుని సంఘము ఎడతెగక వృద్ధి చెందుటయే దేవునియొక్క ఉద్దేశ్యము మరియు సంకల్పమై యున్నది. పరిశుద్ధాత్మ దేవుడు ప్రజలయందు బలముగా పనిచేయుట ద్వారా సంఘం అద్భుతంగా వృద్ధి చెందినది. పరిశుద్ధాత్మ ద్వారా నింపబడినవారే సాక్ష్యమిచ్చు క్రైస్తవులుగా నుండిరి. కావున 2థెస్స 1:3లో వ్రాయబడినట్లు మనమును విశ్వాసంలో బహుగా అభివృద్ధి చెందిన వారమై ఎదుటి వారి యెడల చూపు ప్రేమలో వారి వలే వర్ధిల్లుదుము గాక.

**2. ప్రకాశించిన సంఘము (Glowing Church):** ప్రేమ ఆది సంఘము యొక్క ముఖ్య లక్షణమై యున్నది. దేవుని ప్రేమచేత సంఘం ప్రజ్వరిల్లుచుండెను. ఆనాటి క్రైస్తవులు ఒకరి యెడల ఒకరు మిక్కుటముగా ప్రేమ కల్గి యుండుటచే సంఘమునకు వెలుపట నున్న అన్యులు వారి ప్రేమను ఎంతో స్పష్టముగా చూడగల్గిరి. అపొ.కా.4:34 సువార్తను గూర్చిన సాక్ష్యము ద్వారా వారు తమ వెలుగును ప్రకాశింపచేసిరి 8:4. ఆది సంఘము సజీవుడైన యేసుక్రీస్తు యొక్క అనంత శక్తి చేత ప్రకాశించినది. సంఘమునకు వెలుపట నున్నవారు వీరియందు బయలుపరచబడిన దేవుని శక్తి చూచి మిక్కిలి విస్మయమొందిరి. 3:10

**3. ప్రార్థించిన సంఘము (Groaning Church):** ఆది క్రైస్తవులు దేవుని దీవెన కొరకు దీనులై, పూర్ణ విశ్వాసంతో ఆయనను బ్రతిమాలు కొనిరి. వేదనతో కూడిన ప్రార్థనలు చేసిరి. అత్యాశక్తితో ప్రార్థించిరి. అనేకులు కూడి ప్రార్థించిరి. సంఘమంతయు ఉపవాసములు ఉండి ప్రార్థించిరి. అపొ.కా. 2:42, 10:9, 12:2–5, 12:12, 13:2,3, 14:23 ప్రసవ వేదన పడి బిడ్డలను కనిన స్త్రీ వలె వారు ప్రార్థించిరి. 16:25, ప్రార్థనలో అడిగిన ప్రతి ఆశీర్వాదంను పొందిరి, అనేక ఆత్మలు రక్షింపబడెను 16:15,32,33. వ్యాధిగ్రస్తులైన వారు దయ్యములచే పీడించబడిన వారు స్వస్థపరచబడిరి. 8:7, 9:34, మరణించిన వారు తిరిగి లేపబడిరి 9:40. వారు ప్రార్థన చేయగానే వారు కూడి యున్నచోటు కంపించెను. అప్పుడు వారందరు పరిశుద్ధాత్మతో నిండిన వారై దేవుని వాక్యమును ధైర్యముతో బోధించిరి అని అపొ.కా.4:31లో వ్రాయబడి యున్నది.

**4. దాతృత్వము గల సంఘము (Giving Church):** ఆది సంఘము దాతృత్వము గలవారై ఇచ్చుట ద్వారా గుర్తింపును పొందిరి. ఇచ్చుటలో ఎంతో త్యాగపూరితమైన భావములను కల్గియుండిరి. ఈనాటి కమ్యూనిస్టులు కనుపర్చుచున్న త్యాగ భావంను మించిన త్యాగపూరితమైన మనస్సులను వారు కల్గియుండిరి. ఆది క్రైస్తవుల దాతృత్వధోరణినే కమ్యూనిస్టులు తమ పద్ధతులలో అనుసరించి యుందురని మనము తలంచవచ్చును. వారు తమ దశమ భాగములను, డబ్బును

ఇచ్చుటలో మాత్రమే ఆగిపోక వారికున్న సమస్తమును, అనగా చర, స్థిరాస్తులను సమయమును అంతేకాదు వారి చెమటను, కన్నీటిని, రక్తమును సహ దేవుని బలిపీఠముపై హృదయపూర్వకముగా సమర్పించి దేవునిని ఘనపరిచిరి. ఇతరులకు ఇచ్చువారముగా ఉండాలని ఎవరును వారిని ప్రేరేపించలేదు. వారి జీవితంలోని ప్రతి భాగమును తమ దేవునికి వశపరిచిరి. మరియు పొందుటకు రహస్యము "ఇచ్చుటయే" అని ఎరిగియుండిరి. గనుక ప్రేమపూర్వకముగానూ, ధారాళముగానూ ఇచ్చుటకు ఇష్టపడిరి.

**5. ముందుకు సాగివెళ్లిన సంఘము (Going Church):** మత్తయి 28:18–20, మార్కు 16:15లలో యేసుప్రభువు చెప్పిన గొప్ప ఆజ్ఞను గొప్ప బాధ్యతగా స్వీకరించిరి. గనుకనే ఆది సంఘం నుంచి మిషనరీలు భారతదేశము, ఆఫ్రికా మరియు యూరప్ దేశములకు పంపబడిరి అపో.కా. 5:28, 29, 13:3. పౌలు గమలియేలు పాదముల యొద్ద కూర్చుని దేవుని ధర్మశాస్త్రమును క్షుణ్ణంగా నేర్చుకొన్న గొప్ప వేదాంతి. బర్నబా పరిశుద్ధాత్మతోనూ, విశ్వాసముతోనూ నిండుకొనిన సత్పురుషుడు 11:24. ఒకరేమో వినూత్న జ్ఞానం గలిగిన పరిశుద్ధుడు. మరియొకరు ఆత్మ సంబంధమైన సంసోను. వారందరు పిలువబడిన పిలుపునకు కట్టుబడియుండిరి. గనుకనే వారు భూలోకమును తలక్రిందులు చేయువారని పిలువబడిరి అపో.కా 17:6. దేవుని వాక్యములోని మూల సత్యములను నేర్చుకొనుచూ, పరిశుద్ధాత్ముడు మన జీవితములో తన కార్యమును చేయుటకు అంగీకరించినపుడు మనమును ఆది సంఘము వలె కాగలము. దేవుని రాజ్య నిర్మాణంలో మనమును ఆయన కొరకైన బలమైన సాక్షులుగాను, శక్తివంతమైన ఆయుధములుగాను ఉండ గలము. అలాంటి కృప దేవుడు మనకు అనుగ్రహించునుగాక! ఆమెన్...

*– రెవ. డా॥ పాల్ దేవకుమార్, ఫౌండర్ / ప్రెసిడెంట్, ఇండియా ఫర్ క్రైస్ట్ మినిస్ట్రీస్, బెంగుళూరు, ఫార్మర్ వైస్ ప్రెసిడెంట్, జీటీసీయెం.*

---

# డబ్ల్యూటీసీయెస్ – జెరూసలేం 2015 (వర్ల్డ్ తెలుగు క్రిస్టియన్ సమిట్)

## 20 అక్టోబర్ - 30 అక్టోబర్ 2015

జెరూసలేంలో రెండు దినాల ప్రపంచ తెలుగు క్రైస్తవుల చారిత్రాత్మక సమావేశం.

తెలుగు క్రైస్తవ లోకానికి అనూహ్యమైన అవకాశం.

ప్రపంచ వ్యాప్తంగా కేవలము నాలుగు వందల మందికి మాత్రమే అవకాశం.

**ఈజిప్ట్, ఇశ్రాయెల్ & జోర్డాన్ దేశాలలో బైబిలు చరిత్ర స్థలాల సందర్శనం**

రెండు రోజుల కాన్ఫరెన్స్, ఏడు రోజుల టూర్

మన రక్షకుడైన యేసుక్రీస్తు పాద తాకిడితో పావనమైన

ప్రదేశాల్లో వ్యాహ్యాళి పదకొండు దినాల ఆత్మీయ సహవాస విందు

**జీటీసీయెం (గ్లోబల్ తెలుగు క్రిస్టియన్ మినిస్ట్రీస్) అపూర్వ కానుక**

## టూర్ లో సందర్శనా స్థలాలు :

**ఈజిప్ట్ :** సలాడిన్ సిటేడల్, హీరోపలీస్, సిటీ ఆఫ్ ద డెడ్, రోమన్ అక్విడక్ట్, నైల్ క్రూజ్ డిన్నర్, పిరమిడ్స్, స్ఫింక్స్, పపైరస్ ఇన్స్టిట్యూట్, ఓల్డ్ కైరో చర్చెస్, సమాజ మందిరాలు, ఇశ్రాయేలీయుల యాత్ర మార్గాలు, షూరు అరణ్యము, మారా, రెడ్ సీ, సినగాగ్స్, సీను అరణ్యము, కేతరిన్'స్ మొనాస్టరి వగైరా, మోషే సిప్పోరాను కలిసిన బావి, ది బర్నింగ్ బుష్, ఎలియట్ బోర్డర్ (ఇశ్రాయేలీయులు మోయాబును దాటిన ప్రదేశము), లోతు భార్య  ఉప్పు స్తంభమైన స్థలము, సొదొమ, గోమొర్రాలు భూస్థాపితమైన ప్రదేశం మొదలగు స్థలాలు.

**ఇశ్రాయేలు :** బెత్లెహేము, టెంపుల్ మౌంట్, డోమ్ ఆఫ్ ద రాక్, ఎల్–అక్సా మసీదు (మౌంట్ మోరియా), తూర్పు ద్వారము, బెతెస్ధ కోనేరు, వయా డోలోరోస, ద చర్చ్ ఆప్ ద హోలీసేపల్ఛర్, వెయిలింగ్ వాల్, గార్డెన్ టూమ్బ్,  మౌంట్ సీయోను, మేడ గది, కింగ్ డేవిడ్ సమాధి, మరియ సమాధి స్థలం, కయప నివాస భవన ప్రదేశం, అకెల్దమ (రక్త స్థలం), చర్చ్ ఆఫ్ నేటివిటీ (క్రీస్తు జన్మ స్థలం), జెరోమ్'స్ టూమ్బ్ (ప్రప్రథమంగా బైబిల్ను లాటిన్ భాషలోకి తర్జుమా చేసిన జెరోమ్ 37 సంవత్సరాలు నివసించిన స్థలం), షేపర్డ్స్ ఫీల్డ్స్.

## 24, 25 తేదీలు జెరూసలెం కాన్ఫరెన్స్

మౌంట్ ఆఫ్ ఆలివ్స్, చర్చ్ ఆఫ్ అసెన్షన్, చర్చ్ ఆఫ్ ద పేటర్ నాస్టర్ (శిష్యులకు పరలోక ప్రార్థన నేర్పిన స్థలం), పనోరమిక్ వ్యూ ఆఫ్ జెరూసలెం, మట్టల ఆదివార మార్గం, హగ్గయి, మలాకి సమాధులు, గేత్సేమనే, చర్చ్ ఆఫ్ ఆల్ నేషన్స్ (రక్తము స్వేద బిందువులవలె కారిన ప్రదేశం), యూదా యేసు క్రీస్తును ముద్దు పెట్టుకొన్న స్థలం, స్తెఫను రాళ్ళచే కొట్టబడిన స్థలం, యెహోశాపాతు లోయ, కెద్రోను వాగు, అబ్షాలోము, జెకర్యా, యాకోబు సమాధులు, కుమ్రాన్ గుహలు (1947 లో బైబిలు చుట్టలు లభించిన స్థలం), మృత సముద్రం, మృత సముద్రంపై తేలి కూచోవడం, యేసు బాప్తిస్మము పొందిన స్థలం, యెరికో, ఎలీషా ఊట, జక్కయ్య మేడి చెట్టు, లాజరు, మరియ మార్తల గృహం, ఆలీవ్ నూనె బట్టీ, టెల్ అవివ్, జాఫా (యోనా తార్షీషుకు పారిపోయిన స్థలం), చర్మ కారుడైన సీమోను ఇల్లు, సీజారియా అక్విడక్ట్, హైఫా సిటీ, మౌంట్ కర్మేల్, ఎజ్రేయేలు లోయ, హర్ మెగిద్దోన్, చర్చ్ ఆఫ్ అనన్సియేషణ్ (గబ్రియేలు మరియకు ప్రత్యక్షమైన స్థలం), యోసేపు, మరియలు నివసించిన గృహం, మౌంట్ ఆఫ్ బియాటిట్యూడ్స్ (కొండ మీద ప్రసంగ స్థలం), చర్చ్ ఆఫ్ మల్టిప్లికేషన్ (ఐదు రొట్టెలు, రెండు చేపలను ఐదు వేలమందికి పంచిపెట్టిన స్థలం), కపర్నహోము, చర్చ్ ఆఫ్ సెయింట్ పీటర్స్ ప్రైమసీ, పీటర్స్ ఫిష్ లంచ్, గలిలయ సముద్రం, మౌంట్ తాబోర్, దెబొరా స్థలం, కానా, గిల్బోవ పర్వతం.

**జోర్డాన్:** షేక్ హుస్సేన్ బ్రిడ్జ్, యబ్బోకు రేవు స్థలం, మౌంట్ నెబో (మోషే వాగ్దాన దేశాన్ని తిలకించిన స్థలం), రాయల్ హైవే, మదాబా, అమ్మన్, ఇండియన్ బ్రిడ్జ్. యింకా అనేక చారిత్రాత్మక స్థలాల సందర్శన.

*ఇంకా, ఇంకా, ఎన్నెన్నో!*

# డబ్ల్యూటీసీయెస్ - జెరూసలెం 2015

## కాన్ఫరెన్స్: అక్టోబర్ 24, 25 తేదీలు

రెండు రోజులు 'హెల్దీ చర్చి' అంశంపై 'కీనోట్' అడ్రస్, సెమినార్స్, ఫోరమ్స్, కల్చరల్ కార్యక్రమాలు.

### ప్యాకేజ్:

**హైదరాబాద్ నుండి హైదరాబాద్ వరకు,**

**3 స్టార్ మరియు అంతకంటే ఎక్కువ హోటల్స్‌లో బస,**

**ఎయిర్ కండిషన్డ్ బస్సులలో ప్రయాణం,**

**ఎంట్రన్స్ ఫీస్, టిప్స్, బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్ అన్నీ కలిపి**

### ప్యాకేజ్ కాస్ట్ :

**రూ. 93,000**

**రూ. 25,000 కట్టి వెంటనే**

**మీ సీట్ బుక్ చేసుకోండి.**

**మిగిలిన సొమ్ము ఆగస్ట్ 15 లోగా కట్టవచ్చు.**

❖ పదిమంది పార్టిసిపెంట్స్‌ను రిజిష్టర్ చేయించిన వారికి వ్యక్తిగత ప్యాకేజ్‌పై 25% డిస్కౌంట్ ఇవ్వబడును.

### వివరాలకు:

❖ రెవ. ప్రియనాథ్ రూఫస్, ఎక్సెక్యుటివ్ డైరెక్టర్ 09494908413, rufus1410@gmail.com

❖ రెవ. సుధాకర్ మొండితోక, సెక్రటరీ 09949590212 sudhakar.mondithoka@gmail.com

❖ బ్రదర్. బెంజమిన్ శామ్యూల్, ఆఫీస్ మేనేజర్ 09866083001 benjamin.gtcm@yahoo.com

❖ అపో. డా. లివింగ్‌స్టన్ గద్దె, ప్రెసిడెంట్, కువైట్ apo_dr_livingstongadde@hotmail.com

❖ రెవ. డా. జోసఫ్ పాతూరి, వైస్ ప్రెసిడెంట్, USA. joseph.paturi@gmail.com

❖ డా. డేవిడ్ చిగురుపాటి, ప్యాట్రన్, USA. dchigurupati@gmail.com

❖ రెవ. సోలమన్ రాజు, బోర్డ్ మెంబర్, చెన్నై 09444455275 shelterindia05@yahoo.co.in

---

### జీటీసీయెం అభ్యర్ధన :

1. అనేక డినామినేషన్స్, ఫెలోషిప్స్ గా నున్న క్రైస్తవ సంఘాల ఐకమత్యం, ఆత్మీయ అభివృద్ధి కొరకు ఆశపడే సంఘాలను, నాయకులను మాకు పరిచయం చేయండి. వారిని సంప్రదిస్తాం. సహకరిస్తాం.
2. మీ మీ సంఘాల్లో, సమాజాల్లో, పట్టణాల్లో సెమినార్స్ కావాలనుకొన్న వారు మాకు తెలియజేయండి.
3. ఆయ రాష్ట్రాల్లో, దేశ విదేశాల్లో విస్తరించివున్న తెలుగు క్రైస్తవుల అడ్రస్‌లు, ఫోన్ నంబర్స్, ఇ మెయిల్ ఐడీస్ మాకు పంపండి. వారిని కూడా పరిచయం చేసుకొంటాం. వారి కొరకూ ప్రార్థిస్తాం.

### ప్రార్థనాంశాలు:

1. 2015 లో జెరూసలేంలో జరిగే జీటీసీయెం వారి వల్డ్ తెలుగు క్రిస్టియన్ సమిట్ కొరకు.
2. జీటీసీయెం వ్యవస్థాపకులు రెవ.డా. లివింగ్‌స్టన్ గద్దె గారి కొరకు, వైస్ ప్రెసిడెంట్ రెవ.డా. జోసఫ్ పాతూరి గారి కొరకు, నా కొరకు, బోర్డ్ మెంబర్స్ కొరకు, జీటీసీయెం పోషకులు డా. డేవిడ్ చిగురుపాటి గారి కొరకు ప్రార్థించండి.
3. ఏప్రిల్ 20వ తేదీ జీటీసీయెం కమిటీ సమావేశం జరుగనైయున్నది. ఈ సమావేశంలో దైవచిత్తానుసారమైన నిర్ణయాలు తీసుకోగల్గు లాగున ప్రార్థించండి.
4. జీటీసీయెం సెక్రటరీ & ట్రెజరర్ రెవ. సుధాకర్ మొండితోక గారు ఏప్రిల్ 21వ తేదీ ఇంగ్లండ్ వెళ్లనైయున్నారు. ఆరోగ్యం కొరకూ, తన పిహెచ్‌డీ స్టడీస్‌లో దేవుని కృప కొరకు ప్రార్థించండి.
5. "ఒకని జన్మ దినము కంటే మరణ దినమే మేలు" అని దైవ వాక్యం చెబుతోంది. అక్టోబర్ 18 వ తేదీ గుంటూరులో శ్రీమతి గద్దె సుధా లివింగ్‌స్టన్ మెమోరియల్ ట్రస్ట్ భవనానికీ, జీటీసీయెం భవన సముదాయానికీ పునాది రాళ్ళు వేయడం జరిగింది. ఫౌండేషన్ స్టోన్స్ వేయడం కేవలం మొదటి మెట్టు మాత్రమే. ఆ కార్యక్రమం దైవానుగ్రహంతో జరిగి దర్శనం నెరవేరినపుడే దేవునికి మహిమ గనుక ప్రారంభిస్తోన్న కార్యం అతిత్వరలోనే నెరవేరి దేవుని నామం మహిమ పరచబడాలని ప్రార్థించ మనవి.
6. ఈ రెండు భవనాల నిర్మాణానికి సుమారు నాల్గు కోట్ల రూపాయలు కావాలి. మీ భాగస్వామ్యాన్ని కోరుకొంటున్నాం. మీరెలా సహకరించగలరో త్వరలోనే తెలియజేస్తాం.

### ఈ పత్రికకు మీ వ్యాసాలూ, కవితలూ పంపండి.

ప్రచురణకు యోగ్యమైనవి ప్రచురిస్తాం. జీటీసీయెం ప్రచురించే గ్రంథాలు గానీ, వ్యాసాలు గానీ జీటీసీయెం ప్రాపర్టీ అని గుర్తించి వాటిని వాడుకోవాలని ఆసక్తి కలిగిన వారు అనుమతిని తీసుకోవాలని తెలియజేస్తున్నాం.

-ఎక్సెక్యుటివ్ డిరెక్టర్

### జీటీసీయెం గెస్ట్ రూమ్

వివిధ ప్రాంతాల నుండి విజయవాడ నగరానికి వచ్చే దైవసేవకులు, క్రైస్తవ నాయకులు మరియు విశ్వాసులు బసచేయుటకు జీటీసీయెం ఆఫీసు నందు అన్నీ సౌకర్యాలతో కూడిన గెస్ట్‌రూమ్ సిద్ధంగా ఉంది. డబుల్ ఆక్యుపెన్సీ రూమ్ కేవలం రూ. 1000/- దినసరి అద్దెతో లభ్యమౌతుంది. ఈ సదావకాశాన్ని ఉపయోగించుకోగలరు. మరిన్ని వివరాలకు జీటీసీయెం మేనేజర్‌ను సంప్రదించండి.

# జీటీసీయెం ద్వారా లభ్యమౌతోన్న పుస్తకాలు

## ఆంధ్ర క్రైస్తవ కీర్తనలు
## కవుల చరిత్ర, కీర్తనల సందేశము

**పురుషోత్తము చౌదరి నుండి**
**ఆచార్య ఏ.బి. మాసిలామణి వరకు**
**(29 మంది కవుల చరిత్ర)**

రచన : రెవ. డా. దాస్ బాబు
ఆంధ్ర క్రైస్తవ పాఠక లోకానికి అపూర్వ కానుక
జీటీసీయెం ప్రచురణ
320 పేజీలు - పేపర్ బ్యాక్
విడిప్రతి రూ. 125.00
బుక్ షాప్ డిస్కౌంట్ 30%
(25 పుస్తకాలు, ఆపైన)
ఇండివిడ్యువల్స్ డిస్కౌంట్ 15%
(10 పుస్తకాలు, ఆపైన)







264 పేజీలు - పేపర్ బ్యాక్
విడిప్రతి రూ. 100.00
బుక్ షాప్ డిస్కౌంట్ 25% (50 పుస్తకాలు, ఆపైన)




పేజీలు : 120
ముఖ వెల : రూ. 40.00,
జీటీసీయెం మీకు అందజేస్తోన్న
వెల విడిప్రతి రూ. 30.00
బల్క్ఆర్డర్ (పది ఆపైన) రూ. 25.00




పేజీలు: 1550
పుస్తక వెల 275.00
(విడి ప్రతి)
బల్క్ఆర్డర్ (పది ఆపైన)
రూ. 225.00




పేజీలు: 56
పుస్తక వెల 30.00
బుక్ షాప్ డిస్కౌంట్ 30%
(25 పుస్తకాలు, ఆపైన)
ఇండివిడ్యువల్స్ డిస్కౌంట్
15% (10 పుస్తకాలు, ఆపైన)




పేజీలు: 55
పుస్తక వెల 25.00
బుక్ షాప్ డిస్కౌంట్ 30%
(25 పుస్తకాలు, ఆపైన)
ఇండివిడ్యువల్స్ డిస్కౌంట్
15% (10 పుస్తకాలు, ఆపైన)

వచ్చే నెలలో మరోమారు కలసికొనే వరకు ఒకరినిమిత్తం ఒకరం ప్రార్థించుకొందాం.
దేవుని కృప మీకు తోడైయుండి ఆశీర్వదించును గాక.

క్రీస్తులో మీ సహదాసుడు **ప్రియనాథ్ రూఫస్,** ఎక్సెక్యూటివ్ డిరెక్టర్
ఫోన్ : 09494908413. ఇమెయిల్ : rufus1410@gmail.com
**జీటీసీయెం అడ్రస్:** 11-115, చాపరాల వారి వీధి, అశోక్ నగర్, విజయవాడ-520007. ఫోన్: 0866-2555687. మేనేజర్: 98660 83001
**Website: www.gtcm.in/org**